

సిద్దిపేట సంగారెడ్డి మెదక్
శనివారం 2-5-2026 పేజీలు : 10

# ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన

- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని

రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులకు ఆదేశం

మిగతా 7లో...

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులకు ఆదేశించారు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మే 4--9 వరకు రైతు వారోత్సవాలలో నేల నమూనాల సేకరణ, ఉద్యాన డ నూనెగింజల పంటల ప్రోత్సాహం, రుణాలపై అవగాహన, డ్రోన్ ప్రదర్శనలు, సౌరశక్తి వినియోగం, పశుసంవర్ధక--మత్స్య రంగం అభివృద్ధి, నీటి వనరుల



## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### మూడు లక్షల ఆస్తి నష్టం

అల్లాదుర్గం మే 01 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం.. మండల పరిధిలోని సీతా నగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్గం కావడంతో మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. మండల పరిధిలో సీతానగర్ గ్రామానికి చెందిన నల్లచెరువు నాగయ్య ఇంటికి గురువారం రాత్రి అందాజ 10:30 సమయంలో మంటలు చెలరేగడంతో

మిగతా 5లో...

మెదక్ (ప్రజాజ్యోతి )01,మేః
10వ తరగతి లేదా ఇంటర్మీ డియట్ తర్వాత, ఉన్నత చదువుల కోసం సరైన స్ట్రీమ్ ఎంపిక 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరైయ్యారు. యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాల యంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మిగతా 3లో...

## యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







## సంగారెడ్డి జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి

### కలెక్టర్ ప్రావీణ్య

అభివృద్ధి పథంలో జిల్లా పురోగతికి కృషి నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :-
సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ప్రావీణ్య అన్నారు.

మిగతా 4లో...

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన సదస్సు

**- వ్యవసాయ అధికారి స్రవంతి**

**మనోహరాబాద్, మే 0 1 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శుక్రవారం కొండాపూర్ గ్రామంలో ముఖ్య అతిథిగా శాస్త్రవేత్తలు డి ఫైదా నాయక్, రాకేష్, గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తూ పీఎం కిసాన్ కార్డు సద్వినియోగపరుచుకోవాలని సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకుంటే ఎన్నో లాభాలని భూసార పరీక్షలు నిర్వహించినట్లయితే పంటలు సమృద్ధిగా పండుతాయని వారు రైతులకు సూచించారు. వీరితోపాటు వ్యవసాయ అధికారి స్రవంతి రైతులకు ముఖ్యమైన అంశాలు సూచించారు పిఎం కిసాన్ అందరు సద్వినియోగపరచుకుంటే ముందు ముందు ఎన్నో లాభాలు ఉంటాయని వ్యవసాయ అధికారి స్రవంతి



తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఏ ఈ ఓ సచిన్, గ్రామ సర్పంచ్ రాము యాదవ్, రైతులు కృష్ణ, శ్రీశైలం, తుడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
# జాజితాండాలో అవగాహన కార్యక్రమం ఘనంగా




**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే1:** కౌడిపల్లి మండలం జాజితాండా గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (రాజీూూఖ)కు చెందిన డా. ఎస్.జి. మహదేవప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి స్వప్న పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటల సమస్యలను శాస్త్రవేత్తలకు వివరించగా, వారు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. డా. ఎస్.జి. మహదేవప్ప మాట్లాడుతూ పంటలలో సమతుల్య ఎరువుల వినియోగం అత్యంత ముఖ్యమని, విశ్వవిద్యాలయం సూచించిన విత్తన రకాలనే వినియోగించాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తూ, సమతుల్య పోషకాలు అందించే విధానాలను అనుసరించాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా పంటల వ్యవిధీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ఒక్క పంటపై ఆధారపడకుండా విభిన్న పంటలను సాగు చేయాలని సూచించారు. సుస్థిర వ్యవసాయం కోసం భవిష్యత్తులో సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటతో తక్కువ పెట్టుబడిలో అధిక ఆదాయం పొందవచ్చని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నరేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు హరిలాల్, రైతులు అంబుర్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం




**రాయికోడ్ మే 01 (ప్రజా జ్యోతి):** రైతుల అవగాహన మరియు వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఈ రోజు కర్చల్ గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిజెటిఏయు శాస్త్రవేత్తలు డా. వాణిశ్రీ మరియు డా. నీలిమ పాల్గొని రైతులకు పలు కీలక వ్యవసాయ అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. శాస్త్రవేత్తలు రైతులకు పంటలలో జీవన ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడటంలోపచ్చిరొట్టేసాగుఎంతముఖ్యమోతెలియజేశారు. అలాగే పంటల మార్పిడి ద్వారా దిగుబడులు పెరగడమే కాకుండా నేల సారవంతత కూడా మెరుగుపడుతుందని సూచించారు. పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను అనుసరించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని చెప్పారు. ఎరువులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గుతాయని, రైతులు తప్పనిసరిగా మట్టిపరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. డా. నీలిమ డ్రోన్ స్ప్రేయర్ల వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించి, వాటి ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఉన్న సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సారిక, గ్రామ సర్పంచ్ ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ నవీన్, ఏటీఎం రమేష్ మరియు పలువురు రైతులు తదితరులు ఉన్నారు. రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.



# కౌడిపల్లిలో ఘనంగా మే డే వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే1:** కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం "మే డే" సందర్భంగా కౌడిపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరై కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఎన్నో సంవత్సరాలుగా మహానుభావులు సాగించిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం పెరిగిందన్నారు. కార్మికులు ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకున్న చారిత్రాత్మక దినమే మే డే అని పేర్కొన్నారు. శ్రమనే ఆయుధంగా మలుచుకొని నిరంతరం కష్టపడుతూ జీవనం సాగిస్తున్న కార్మికులు, కర్షక సోదరులందరికీ ఆమె కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిధులను కార్మిక సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గౌడిచర్ల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు బూరుగడ్డ తాటి మల్లేష్, ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, బీ ఆర్ ఎస్ యువ నాయకులు శ్రీ లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ ప్రొప్రైటర్ పోల నవీన్ , నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్ , శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ప్రోప్రైటర్ బాలగోని విట్టల్ గౌడ్,కాంగ్రెస్ నాయకుడు పుండరీకం గౌడ్ , వార్డ్ సభ్యులు దేవేందర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీ, శరత్, భవన కార్మికులు గౌడి చర్ల వెంకటేశం, దుర్గయ్య,నరేందర్ , బాలకిషన్, రంగంపేట సురేష్, జావిద్,మల్లేశం,శ్రీనివాస్,బాల్ కిషన్ ,రవి ,మల్లికార్జున్,యెల్లమంద విజయ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రంగనాథుని రథోత్సవం

**-ఆలయాన్ని సందర్శించిన రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**





**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 01 :** మండలంలోని రంగంపేటలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ, రథోత్సవ వేడుకలు చివరి రోజు శుక్రవారం ముగిసాయి. వేడుకల్లో తెల్లవారు జామున స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పురవీధుల గుండా సాగిన స్వామివారి రథోత్సవానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామిని కనులారా దర్శించుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించా రు. ఆలయ ఆవరణలో హోమంపూర్ణాహుతి,ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. తదుపరి స్వామివారికి చక్ర స్నానాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల,భక్తులకు గోవింద నామాల మధ్య కొనసాగింది. ఈ కార్యక్ర మంలో భక్తులు సైతం చక్రస్నానాన్ని ఆచరించా రు. ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం జరిగిన స్వామివారి ఉంజల్ సేవా కార్యక్రమంలో భక్తులు పోటీపడి పాల్గొని స్వామి వారికి లాలి పాటలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణలత విజయ్ కుమార్, ఆలయ అభివృద్ధి సమితి,భజన మండలి సభ్యులు బొద్దుల వెంకటనారాయణ,బండి పోచయ్య,లింగం గౌడ్, మాసిని అశోక్, కామిని ప్రభాకర్,శ్రీనివాస్ ,అల్లి వీరేశం, వడ్ల రాములు,కూర్మ మల్లయ్య,మహేందర్,శ్రీనివాస్ ,గోపి, తదితరులు పాల్గొన్నారు.

# యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ (ప్రజాజ్యోతి )01,మే:** 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ తర్వాత, ఉన్నత చదువుల కోసం సరైన స్ట్రీమ్ ఎంపిక 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరైయ్యారు.యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాల యంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ సంబంధిత యువతతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ పై యువతకు పలు సూచనలు సలహాలు అందించారు. యువతకు కెరీర్ తాను ఎంచుకున్న రంగంలో నాణ్యమైన గుణాత్మక విద్య ద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రతి విద్యార్థి జీవితంలో ఏదో ఒకసారి ఓటమి అనేది తలుపు తడుతుందని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు ఓటమి గెలుపుకు నాంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి మరలా కష్టపడి చదివి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని. అన్నారు.విద్యార్థులు మరియు ఉద్యోగులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వానికి తగిన సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో సహాయపడే ఒక వ్యవస్థీకృత ప్రక్రియ. అనివివరించారు. ఇది సరైన కోర్సుల ఎంపిక, లక్ష్య నిర్దేశం, మరియు ఉద్యోగ అవకాశాలను గుర్తించడంలో మార్గనిర్దేశం చేస్తుందన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ శిక్షణ మీకు ఎంతగానో దోహదపడు తుందని మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాం క్షించారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం కెరీర్ గైడెన్స్ యువత భవిష్యత్తు కు మార్గనిర్దేశంగా పనిచేస్తుందనికొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతీ యువకులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముున్సిపల్ కమిషనర్‌గా సాయికుమార్ బాధ్యతల స్వీకరణ

**నర్సాపూర్, మే 1 (ప్రజాజ్యోతి):** నర్సాపూర్ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా చెరుకు సాయికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, ప్రజల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నియంతృత్వ పోకడలపై ఎర్రజెండా గర్జన




**నర్సాపూర్, మే 1 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను నిరసిస్తూ సీఐటీయూ గర్జించింది. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన 140వ మేడే వేడుకల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కులమతాల పేరిట విభజన రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పోరాడితే పోయేది బానిస సంకెళ్లు తప్ప ఏమీ లేవని, హక్కుల సాధనకు కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, నాయకులు అన్నపూర్ణ, పుష్ప, రాములు, రిజ్వానా, భీమేష్, నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు కండక్టర్ దాడి ఘటన కేసు నమోదు, విచారణ ప్రారంభం






**రాయికోడ్ మే 1(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో ఆర్టీసీ బస్సుల్లో చెకింగ్ సమయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒక ప్రయాణికుని నుంచి చార్జీ డబ్బులు తీసుకుని, మహిళల ఉచిత ప్రయాణ పథకం కింద ఇవ్వాల్సిన జీరో ఎంహెచ్చి టికెట్‌ను తప్పుగా జారీ చేసిన బస్సు కండక్టర్‌పై టిటి ( టి టి ఐ ) అధికారులు చార్జిమెమో జారీ చేయగా, పరిస్థితి వివాదాస్పదంగా మారింది.వివరాల ప్రకారం, నారాయణఖేడ్ డిపోకు చెందిన టీజీ15జెడ్ 0082 నంబర్ బస్సును ఝరసంగం మండలం కప్పాడ్ వద్ద ఉదయం సుమారు 8:30 గంటలకు టి టి ఐ ఏసయ్య, ప్రకాశ్ మరియు జీప్ డ్రైవర్ ప్రతాప్ తనిఖీ చేశారు. ఈ సమయంలో కండక్టర్ వసంత్ ఒక ప్రయాణికుని నుంచి రూ.20 వసూలు చేసి, జీరో ఎంహెచ్చి టికెట్ ఇచ్చిన విషయం బయటపడింది.దీనిపై చార్జిమెమో ఇవ్వగా, కండక్టర్ సంతకం చేయడానికి నిరాకరించి, టిటి సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. అనంతరం చెప్పుతో దాడి చేయడంతో పాటు, కొంతమంది ప్రయాణికులను కూడా ప్రేరేపించి దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ఘటనలో టిటి ఏసయ్యకు ఎడమ చెయి బొటనవేలు వద్ద గాయం కాగా, ప్రకాశ్‌కు తలకు గాయమైంది.అంతేకాకుండా, చార్జిమెమో బుక్‌ను చింపివేయడం, టికెట్లను ధ్వంసం చేయడం వంటి చర్యలు కూడా జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై టిటి ఏసయ్య రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తూ, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాయికోడ్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చైతన్య కిరణ్ తెలిపారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లపై పోరాటం

**- కార్మికులను మోసం చేస్తూ హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**- కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడ్స్- తెచ్చిన కేంద్ర ప్రభుత్వం**




**జహీరాబాద్, మే 01(ప్రజా జ్యోతి న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ అవి రద్దు అయ్యేవరకు మే డే స్ఫూర్తితో పోరాటా లను ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తూ బానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నా యని వీటికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ప్రదర్శన నిర్వహించి సభ జరపటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల పై మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు కదిలి రావాలని గత ఐదు సంవత్సరాలుగా లేబర్ కోడ్స్ అమలు కాకుండా కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టిందని, ఇప్పుడు బరితెగించిన కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్స్ ను అమలు చేయడం సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారు లకు ఊడిగం చేయడం కోసమే లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, కనీస వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం కనీస వేతనాలు వెజ్ కోడ్ లో కేవలం 178 రూపాయలు అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు చేయడం ద్వారా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను పెట్టుబడి దారులకు దాసోహం చేయడమే అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం సరైనది కాదని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడి కనీస వేతనాలు, చట్టపరమైన సౌకర్యాలు సాధించేందుకు మరిన్ని ఉద్యమాలు పోరాటాలు మేడే స్ఫూర్తితో చేస్తామని అన్నారు.కార్మికులను బానిసలుగా మార్చేందు కు పెట్టుబడుదారులకు దాసోహం చేయడం కోసమే ఈ ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మహీంద్రా అండ్ మహీంద్రా మహీంద్రా ట్రాక్టర్ ఫిరామల్ సిఐఈ రాకుల్ ఆల్ఫ్ సిఐటియు యూనియన్ల ప్రధాన కార్యదర్శిలు నరేష్ మహేశ్వర్ నరసయ్య సందీప్ రెడ్డి నారాయణ రవి మున్సిపల్ అంగన్వాడీ ఆశ మధ్యాహ్న భోజనం గ్రామ పంచాయతీ తదితర రంగాల యూనియన్ల నాయకులు యశోదమ్మ సంజీవ ఎల్లప్ప ఖలీల్ గౌరమ్మ నందమ్మ ఐక్కన్న తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన సభకు ముందు వివిధ పరిశ్రమలు అడ్డాల వద్ద సిఐటియు పతాకా లను ఎగరవేయడం జరిగింది.

# మున్సిపల్ వర్కర్స్ పెండింగ్ పిఎఫ్, ఇఎస్ఐ వెంటనే జమచేయాలి

**-ఎండల నేపథ్యంలో ఒక్క పూట పని చేయించాలి**

**- కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫామ్, సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలి -నేటి నుండి సమ్మె ప్రారంభం**

**జహీరాబాద్, మే 01(ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న పిఎఫ్, ఇఎస్ఐచెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సీపిఐ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ పిఎఫ్, ఇఎస్ఐ పెండింగ్లో ఉండటం మూలంగా కార్మికుల పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, మనోవేదన గురవుతున్నారని తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికులకు రావాల్సిన సబులు నూనెలు యూనిఫామ్ షూస్ తదితర సౌకర్యాలు కూడా కల్పించా లని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎండలు మండుతున్న తరుణంలో ఒక్క పూట డ్యూటీ లను అమలు చేయాలని కోరారు. వెంటనే




అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు సంజీవ్, మోహన్, యశోదమ్మ, సిద్దమ్మ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అధ్వర్యంలో కార్మిక దినోత్సవం

**- జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా**



**జహీరాబాద్, మే 01(ప్రజా జ్యోతి న్యూస్):** జహీరాబాద్ పట్టణ పరిధిలోని వివిధ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులను వారి కార్యాలయంలో శ్రమశక్తి ఉత్తమ అవార్డులు ప్రధానం చేసిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మట్లాడుతూ.. కార్మికుల శ్రమ తెలంగాణ సంపద సృష్టికి మూలం. తమ శ్రమతో సమాజాన్ని నిర్మించి, దేశ పురోగతికి బాటలు వేస్తున్న శ్రామికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రమకు సరియైన గుర్తింపు దక్కాలి, కార్మికులు తమ హక్కుల పట్ల చైతన్య వంతులై ఉండాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాము లైన ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మికుల శ్రేయస్సుకే ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. ఈ కారీక్రమంలో పరమేష్ రెడ్డి, శీలవంత్, దిలీప్, అభిషేక్, అజారుద్దీన్, చంద్రశేఖర్ శర్మ, షాహెద్ అలీ, సంగమేష్ స్వామి చంద్రకళ, జగదీశ్వరి, శ్యామల అర్చన, యోగేంద్ర శర్మ, ప్రశాంత్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి కలెక్టర్ ప్రావీణ్య

**అభివృద్ధి పథంలో జిల్లా పురోగతికి కృషి నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :-** సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ప్రావీణ్య అన్నారు. రహదారులు,భవనాల ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం రాత్రి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇదే వేదికపై నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్కు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బదిలీ పై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ, తాను జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కింది స్థాయి ఉద్యోగి నుంచి ప్రతి శాఖాధికారి వరకు అందరూ సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందన్నారు.గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటిఆటంకాలులేకుండాసమర్థవంతంగానిర్వహించగలిగామని చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు సమర్థవంతమైన అధికారి



కలెక్టర్గా రావడం సంతోషకరమని, ఆయన నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అధికారులు ఇదే సమన్వయంతో నూతన కలెక్టర్కు సహకరించాలని సూచించారు.నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రావీణ్య జిల్లా కలెక్టర్గా తనదైన ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రావీణ్యతో కలిసి పనిచేసిన అనుభవాలనుగుర్తుచేసుకున్నారు.ఆమెసేవలనుకొనియాడుతూభవిష్యత్తులోఉన్నతస్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, రెవెన్యూ, ట్రెసా. ఇనియన్.అధ్యక్షులు గంగాధర్.కిరణ్ కుమార్ టీఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న గొంగ్లూరు తాండ మోహన్ నాయక్

**-అభినందనలు తెలిపిన జైపాల్ నాయక్, సురేందర్**



**అందోలు, మే01, (ప్రజాజ్యోతి):**అందోలు నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలం గొంగ్లూరు గిరిజన తండాకు చెందిన రామావత్ మోహన్ నాయక్ శ్రమశక్తి అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ భారత ప్రభుత్వంలో సీనియర్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తూ ఎన్ఎఫ్ సి, ఐఎన్ టీయూసి యూనియన్ ఉపాధ్యక్షులు పారిశ్రామిక సంబంధాలు మరియు కార్మిక సంక్షేమమునకు విశేష కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖచే ప్రతిష్టాత్మకంగా ఇచ్చే శ్రమశక్తి అవార్డును మే డే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన మే డే సభలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రామావత్ మోహన్ మాట్లాడుతూ.. మే డే శుభ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే శ్రమశక్తి అవార్డుకు ఎంపిక కావడం నాకు ఎంతో గర్వకారణం గా ఉందని, తానునిరుపేద కుటుంబంలో జన్మించి, అనేక కష్టాలను ఎదుర్కొంటూ అంచెలంచెలుగా ఎదిగి, ప్రస్తుతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విభాగంలో పనిచేస్తూ ఈ స్థాయికి చేరుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఐఎన్టీయూసీ తరపున శ్రమశక్తి అవార్డుకు అర్హత పొందడం మరింత గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రమశక్తి అవార్డు అందుకున్న రామావత్ మోహన్ కు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, గొంగ్లూరు తాండ సర్పంచ్ సురేందర్ లు అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 1:** ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉద్యోగుల విజయోత్సవ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల డిమాండ్లను అంగీకరించి వారికి మద్దతుగా నిలిచినందుకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్మికుల విజయం ప్రజల విజయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ఈ విజయోత్సవం వారి కృషికి నిదర్శనమని కొనియాడారు. సంస్థను లాభాల బాటలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.స్థానిక బస్ డిపో సమస్యలను పరిష్కరించి, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు కార్మికులకు అనుకూలమైన పని వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఆర్టీసీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని, దీనిని విజయవంతం చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్మికులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం, కార్మిక సంఘాల నాయకులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## 4న నారాయణఖేడ్‌లో ప్రజావాణి కార్యక్రమం



**నారాయణఖేడ్, మే 1:** ఈ నెల 4వ తేదీన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ..ప్రజావాణిలో డివిజన్ స్థాయి అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహశీల్దార్లు, మండల ఇంజనీర్లు, గ్రామీణ జల సరఫరా, పంచాయతీ రాజ్, ఆరోగ్య మరియు వైద్య, విద్య, సివిల్ సప్లైస్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి పరిశీలిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు ఒకేచోట అందుబాటులో ఉండటంతో ప్రజలు తమ సమస్యలను నేరుగా సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## యువకుడు అదృశ్యం భార్య

### ఫిర్యాదు. తో కేసు నమోదు. ఎస్. ఐ. రవి గౌడ్.. కల్హేర్



**కల్హే ర్. 1.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన కేసు నమోదు ఫిర్యాదు. పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రవి గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం ఎలా ఉన్నాయి. ఎలక రాజు సువర్ణ / శ్రీనివాస్ గ్రామం:చిమ్మిర్యాల జిల్లా: యాదాద్రి భువనగిరి. పిర్యాదు చేసిన మహిళా భర్త ఎలకరాజు శ్రీనివాస్ (వయసు 43 సంవత్సరాలు) ఇతను ఈనెల 19వ తేదీ నుంచి కనబడుట లేదు. కామారెడ్డి జిల్లా కొడప్ గల్ కు చెందిన మహా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దగ్గర బోర్ బండి డ్రైవర్ గా కొనసాగుతున్న శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల కేంద్రం వద్ద బోర్ బండి నడుపుటకు రాగ శ్రీనివాస్ మద్యం సేవించి ఉండడంతో బోర్ బండి నడపవద్దని యజమాని శ్రీనివాస్ రెడ్డి సూచించాడు. దీంతో అతని వద్ద 500 రూపాయలు తీసుకొని ఇంటికి వెళ్తానని చెప్పి అదృశ్యమయ్యాడు. చామన చాయ రంగు కలిగి ఉన్న శ్రీనివాస్ బూడిద రంగు టీ షర్ట్ ప్యాంటు వేసుకొని ఉన్నాడు. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది.

## ఘనంగా మల్లికార్జున స్వామికి బోనాలు

**అల్లాదుర్గం మే 01 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మల్లికార్జున స్వామి కి బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సందర్భంగా వందలాదిమంది మహిళలు, భక్తులు గ్రామ పురవీధుల గుండా బోనాలతో మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి బోనాల మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాలను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ సేఫ్టీ, బాలల రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ బి చౌరస్తా, నర్సింగ్ కాలేజ్ ఆందోల్, జోగిపేట బస్ స్టాండ్ లో బాలల సంక్షేమం మరియు యువత అభివృద్ధి కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ లింగ సమానత్వం పాటిస్తూ ఆడ, మగ తేడా లేకుండా సమానంగా చూడాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలను వివరించారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, ఇటువంటి కేసులను తీవ్రంగా పరిగణించి నిందితులకు కఠిన శిక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తేనే బాధితులకు న్యాయం జరిగి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే డయల్




100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్లతో పాటు జిల్లా భరోసా సెంటర్ నెంబర్ 8712656773 ను తమ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో నర్సింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ యాదమ్మ, కార్మిక సంఘాల నాయకులు, భరోసా సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం మూడు లక్షల ఆస్తి నష్టం

**అల్లాదుర్గం మే 01 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. మండల పరిధిలోని సీతా నగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్గం కావడంతో మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. మండల పరిధిలో సీతానగర్ గ్రామానికి చెందిన నల్లచెరువు నాగయ్య ఇంటికి గురువారం రాత్రి అందాజ 10:30 సమయంలో మంటలు చెలరేగడంతో ఇంటిలోని విలువైన నగదు, గృహ పరికరాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో మూడు లక్షల ఆస్తి నష్టం జరగడంతో, స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు నాగయ్య ఫిర్యాదు చేశారు, ఎస్ఐ శంకర్ సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదంపై విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## మున్సిపాలిటీ కౌన్సిల్ కౌన్సిలర్ గా చింతల రాధా భవాని

### -ఎమ్మెల్యే చేతుల మీదుగా ధ్రువ పత్రం

**ప్రజా జ్యోతి రామాయంపేట మే ఒకటి:**
రామాయంపేట మున్సిపాలిటీ కార్యవర్గం అనంతరం కో ఆప్షన్సభ్యు ల ఎన్నికలు శుక్రవారం నిర్వహించడం జరిగింది ఎన్నికల్లో నలుగురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గతంలో పదో వార్డ్ కౌన్సిలర్ గా పనిచేసిన చింతల రాధా భవాని ఏకగ్రీవంగా పోటీ లేకుండా ఎన్నుకోవడం జరిగింది రామాయంపేట మున్సిపాలిటీ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఆమె ఆత్మసాక్షిగా దేవుడు సాక్షిగా ప్రమాణం చేశారు తనకు అప్పచెప్పిన విధులు విధానాలను సక్రమంగా నిర్వహిస్తూ భారత సార్వభౌమత్వానికి కట్టుబడి పని చేస్తానని



ప్రమాణం చేశారు అనంతరం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా ధ్రువపత్వాన్ని అందుకున్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ యం పద్మ దేవేందర్ రెడ్డికి కళ్యాణ శుభలేఖ అందజేత



**హవెలిఘనపూర్ (ప్రజాజ్యోతి ):**
మే 01:హవేలిఘనపూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కొండయ్య గారి నారా గౌడ్ కుమార్తె వివాహం ఈనెల 6న జరగనుంది. ఈ వివాహం హవెలిఘనపూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తిమ్మాయిపల్లి గ్రామ అధ్యక్షులు సూద ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు లింగంతో కలిసి నారగౌడ్ హైదరాబాదులోని కొంపల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డిని వారి నివాసంలో కలసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. తమ కుమార్తె వివాహానికి విచ్చేసి ఆశీర్వదించాలని నారా గౌడ్ కోరారు.

# గత బిఆర్ఎస్ హయంలో అభివృద్ధి కోల్పోయిన రామాయంపేట

**- పదేళ్లలో పట్టణాన్ని ప్రాంతాన్ని పట్టించుకోని గత నాయకులు**

**- రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ అందరికి ఫలాలు అందించింది**

**- పేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారం లో ఎమ్మెల్యే**



ప్రజా జ్యోతి రామాయంపేట మే ఒకటిః

గత మున్సిపాలిటీ అధికార గణం టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రామాయంపేట గత పది ఏళ్లలో పూర్తిగా వెనుకబడిపోయి అభివృద్ధి శూన్యంగా మారిందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు రామాయంపేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో అధికార ప్రతినిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు కూడా గత 10 ఏళ్లలో జరిగిన టిఆర్ఎస్ పార్టీ చేసిన రామాయంపేట నష్టాన్ని ఎత్తిచూపుతున్నారని విలేకరులతో అన్నారు కనీసం రోడ్లు మురుగు కాలువలు మంచినీటి నిత్యవసరాల విషయంలో కూడా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదని ఆయన అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రామాయంపేట పట్టణాన్ని ఎంతో అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుంది అన్నారు గతంలో వీధిలైట్లు రోడ్ లైట్లు కూడా లేని పేట పట్టణానికి తన ఆయంలో ఎల్ఈడి లైట్లు పట్టణం శివారు వరకు వెళ్తులు నింపుతున్నాయి అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య ఆర్థిక అభివృద్ధి లపై శ్రద్ధ చూపుతుందన్నారు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాలతో పాటు అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతుంది అన్నారు మున్సిపాలిటీ కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్ కుమార్ చౌదరి సుచరిత లేవనెత్తిన సమస్యలకు మున్సిపాలిటీ చైర్మన్ గాజవాడ లావణ్య నాగరాజు స్పందిస్తూ ఏ ఒక్కరి వార్డులో కూడా ఎక్కువ తక్కువ అభివృద్ధిలో జరగని అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధితోపాటు సౌకర్యాలు కలిగిస్తామని అపోహలు వదిలి అందరు కలిసి రావాలని ఆమె కోరారు ఏడవ వార్డ్ సభ్యుడు గజవాడ నాగరాజు ప్రతిపక్ష సభ్యులకు సమాధానమిస్తూ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని గతంలో జరిగిన అసౌకర్యాలను అన్యాయాలకు చర్మ గీతం పాడుతామన్నారు అంతకుముందు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వద్ద ఉన్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ లో కార్యకర్తల తో సమావేశం ఏర్పాటు చేసి నూతనంగా మూడు వార్డు నుంచి మండలం నుంచి కూడా టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో కి చేర్చుకున్నారు కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తవారు కానీ పాతవారు కానీ అందరూ పార్టీకి సమానమే అన్నారు విభేదాలు లేకుండా అందరికీ సమానంగా న్యాయం జరుగుతుందన్నారు గత ఎన్నికల్లో పార్టీకి సేవ చేసిన వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు ప్రస్తుతం కోఆప్షన్ లో కొందరిని సహకార ఎన్నికల్లో మరికొందరిని ఆత్మ కమిటీ ఇతర పదవుల్లో అందర్నీ గౌరవిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ డిసిసి అధ్యక్షులు మామిడి ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సరప్ యాదగిరి మన వరహాబాద్ కాంగ్రెస్ నాయకుడు మహిపాల్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి సిద్ధ రాములు సాల్మన్ రాజు చంద్ర ప్రతాప్ చిన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి రవి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బిజెపి కౌన్సిలర్ శంకర్ గౌడ్ పదో వార్డ్ కౌన్సిలర్ మధ్యలో మాధవి కోఆప్షన్ సభ్యుల ప్రమాణస్వీకారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి నిర్వహించారు.

# లక్ష్యంతో చదివి శిఖరాలను అధిరోహించాలి

**- ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం- సర్పంచ్ ప్యాట సరిత మహేష్**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి):

పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చిన్న చింతకుంట సర్పంచ్ ప్యాట సరిత మహేష్ ఆకాంక్షించారు. గ్రామంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు శ్వేత, భవాని, సిరి, మరియు అంజలి'ని శుక్రవారం ఆమె శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని చదవాలని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ కోరారు. చదువుకునే పిల్లలకు తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరించాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయం వైపు రైతులకు శాస్త్రవేత్తల దిశానిర్దేశం

**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 01 :** రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం భాగంగా పోతిన్ శెట్టిపల్లిలో వ్యవసాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కంది వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ నిమ రైతులకు విలువైన సూచనలు చేశారు. పంటలలో యూరియా వినియోగం తగ్గించి, రసాయన ఎరువుల బదులుగా జీవ ఎరువులు, సేంద్రియ పద్ధతులు పాటించాలని సూచించారు. పంట మార్పిడి వల్ల నేల సారం పెరుగుతుందని, నీటి వినియోగాన్ని ఆదా చేస్తూ సమర్థవంతంగా సాగు చేయాలని వివరించారు. మార్కెట్లో గిరాకీ



ఉన్న వరి రకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి గోవింద్ కూరగాయలు, పండ్ల తోటల పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగు విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న సబ్సిడీలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల ప్రశాంత్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, హెచ్ ఈ ఓ గోవింద్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్ కుమార్, ఏ ఈ ఓ రజిత, పంచాయతీ సెక్రటరీ ప్రమోదిని తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 01 :**



కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే మే 1 అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిర్వహించిన సభలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం పోరాటం నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, నాయకులు పాల్గొని మే డే ప్రాముఖ్యతను వివరించారు. నాయకురాలు నర్సమ్మ మాట్లాడుతూ కార్మికుల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. చివరగా కార్మికుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలలో సత్తయ్య, కరుణాకర్, రాములు, రవి, ప్రభాకర్,కృష్ణ,చాకలి రాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా చెరుకు సాయికుమార్



**మెదక్ ( ప్రజాజ్యోతి )01 మే :**

నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా గ్రూప్ వన్ అధికారి చెరుకు సాయికు మార్ ప్రభుత్వం శుక్రవారం నియామకం చేసింది. కాగా జిల్లా కలెక్టర్ ను , అదనపు కలెక్టర్ నగేష్ లకు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కమిషనర్ కలిశారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదరపు కలెక్టర్ నగేష్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది ,నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా చెరుకు సాయికుమార్ 2025 గ్రూప్ వన్ అధికారినీ ప్రభుత్వం నియమించడం జరిగింది. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిచే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ గా నియామకమైన సందర్భంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


# నేటి నుండి బొడ్మట్ పల్లిలో బ్రహ్మోత్సవాలు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 01:** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ఈనెల 2వ తేది నుండి 9వ తేది వరకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలందరి సహకారంతో నిర్వహించనున్నట్లు ఆయల కమిటీ చైర్మెన్ ఉప్పు బస్వరాజ్ తెలిపారు. 2 తేది శనివారం అగ్ని గుండాలు, 3వ తేది ఆదివారం శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి కళ్యాణం, 4వ తేదిన గ్రామ దేవతలకు బోనాలు తీయుట , 5వ తేదిన బండ్లు తిరుగుట. 6వ తేదిన కుస్తీ పోటీలు, 7వ తేదిన రథోత్సవం. 8వ తేదిన లంకాదహనం, 9వ తేదిన పాచిబండ్లు తిరుగుట వంటి కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈసారి గుట్టపై ఆలయ ఆవరణంలో కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిపోయో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని అన్నారు.

## కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**- వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ శ్రీహరి, వేణుగోపాల్**



జగిత్యాల మే 1 :

విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థులను చదువుల విషయంలో పాఠశాలల యాజమాన్యాలు కష్టపెడుతున్నాయని ఎప్పటికీ అనుకోకూడదు అని వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ లు శ్రీహరి, వేణుగోపాల్ లు అన్నారు. గత మూడు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వందకు వందశాతం మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని ఈ విజయం పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు గర్వించదగ్గ విషయమని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

**-గృహప్రవేశాల్లో నూతన వస్త్రాలను అందజేసిన**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ -నాయకులు కృష్ణారావు**

జగిత్యాల మే 1 :



అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తిచేసుకునే శుక్రవారం గృహ ప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు హాజరై నూతన గృహప్రవేశ లబ్ధిదారులను అభినందించారు. నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మండలం వెంకటాపూర్, మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహప్రవేశ దంపతులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, డైరెక్టర్ బూస రాజేశ్వర్, ఉపసర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్, కొత్తపల్లి రాజారెడ్డి, చింతామణి, కొత్తపల్లి రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, రాజేష్, గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ మాధురితో కలిసి ఆయన ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, ట్యాబ్ ఎంట్రీలు, కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, గన్ని బ్యాగుల లభ్యత, తేమ కొలిచే యంత్రాలు, రైతుల ఖాతాల్లో జమ అయిన చెల్లింపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్యాక్స్, డీసీఎంఎస్, ఐకేపీల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కొనుగోలు కేంద్రాలను తక్షణమే పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా ధాన్యం సేకరణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన

**- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని**

**రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులకు ఆదేశం**




ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులకు ఆదేశించారు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మే 4--9 వరకు రైతు వారోత్సవాలలో నేల నమూనాల సేకరణ, ఉద్యాన ఉ నూనెగింజల పంటల ప్రోత్సాహం, రుణాలపై అవగాహన, డ్రోన్ ప్రదర్శనలు, సౌరశక్తి వినియోగం, పశుసంవర్ధక--మత్స్య రంగం అభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు.ధాన్యం కొనుగోళ్లలో ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, గోనె సంచులు, కార్మికులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో కూలీలకు పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నెల 4 నుండిరెవెన్యూ డివిజనల్ స్థాయి లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. మే 3 న జరగనున్న నీట్ పరీక్ష సజావుగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీయ గణనపై విస్తృత ప్రచారం, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో రైతు వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ, ప్రజావాణి, నీట్ పరీక్ష నిర్వహణను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ వీసీలో జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్లు మాధురి,పాండు,డీఆర్ డి ఓ జ్యోతి,వి వ్యవసాయ, హార్టికల్చర్, పశు సంవర్ధక,సివిల్ సప్లైస్ ,తదితర అధికారులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో రైతునాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

జగిత్యాల మే 1 :




రైతుఐక్యవేదిక ఆధ్వర్యంలో 2021లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం దాదాపు పదివేల మంది రైతులు రోడ్డు ఎక్కి పోరాటం చేస్తే తెరాస ప్రభుత్వం మాత్రం పదివేల మంది రైతులలో ఒక ముప్పై(30) మంది రైతులపై కక్షకట్టి కుట్రపూరితంగా పోరాటం చేసిన రైతునాయకులపై అక్రమ కేసులు బనాయించి గత ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ రైతులను తిప్పుతు వేధిస్తున్నారు. పండించిన పంటల మద్దతు ధరల కోసం రోడ్డెక్కిన అన్నదాతకు గత ప్రభుత్వం ఇచ్చిన బహుమానం అక్రమ కేసులు బనాయించి మానసికక్షోభ గురిచేయడం. పంటలు కొనుగోళ్ల చేతకాక రైతులను ఇబ్బందిపెట్టి కోర్టుల చుట్టూ తిప్పడం మాత్రం చేతనైంది. ఈ ప్రభుత్వం అయిన కాస్త ప్రత్యేక చొరవ చూపి రైతునాయకులపై నమోదైన అక్రమ కేసులను కొట్టివేయాలని కోరుతున్నాం. కోర్టుకు హాజరైన వారిలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి,అల్లూరి మహేందర్ రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, మామిడి నారాయణ రెడ్డి, బందెల మల్లన్న, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి శంకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.